GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Happy 75th Independence Day
# క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 31-08-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



## ఉత్సాహంగా మారథాన్!

ఖైరతాబాద్: నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్‌ప్లాజా వేదికగా ఆదివారం 15వ ఎడిషన్ ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్ ఉత్సాహంగా సాగింది. వివిధ విభాగాల్లో జరిగిన ఈ రన్‌లను సైబరాబాద్ సీపీ రమేశ్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకు జోనల్ హెడ్ ప్రశాంత్ షిండే, ఎన్ఎండీసీ డైరెక్టర్ (పర్సనల్) కృష్ణ కుమార్ ఠాకూర్, డీసీపీ కె. శిల్పవల్లి, హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ వ్యవస్థాపకుడు, రేస్ డైరెక్టర్ రాజేశ్ ప్రారంభించారు. ఈ పరుగు గచ్చిబౌలి వరకు సాగింది.

## నర్సు దారుణ హత్య

- లైంగికదాడి యత్నాన్ని ప్రతిఘటించడంతో గొంతు నులిమిన దుండగుడు
- నిందితుడిని బీహార్‌కు చెందిన సైనా ఉల్లాగా గుర్తించిన పోలీసులు
- నేరస్తుడిని కఠినంగా శిక్షించాలంటూ కుటుంబసభ్యుల ఆందోళన



పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన నర్సు కేసులో కొత్త కోణం వెలుగుచూసింది. ఆమెను బీహార్ వాసి హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. బీహార్‌కు చెందిన సైనా ఉల్లా అనే వ్యక్తి కిటికీ నుంచి నర్సు గదిలోకి దూకి ఆమెపై లైంగికదాడికి ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. ఆ సమయంలో బాధితురాలు ప్రతిఘటించగా, నిందితుడు ఆమె గొంతు నొక్కి కేకలు వేయకుండా అడ్డుకోవడంతో నర్సు మృతిచెందినట్లు వారు పేర్కొన్నారు.లోకల్ న్యూస్ చదవడం ఘటనకు సంబంధించి పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం.. కొత్తగూడెం జిల్లా కేంద్రానికి చెందిన యువతి ఏడు నెలల కిందట మహేశ్వరంలో ఉంటున్న బంధువుల ఇంటికి వచ్చారు. అక్కడే ఉన్న ఒక ఆసుపత్రిలో నర్సుగా చేరి అదే ఆసుపత్రికి చెందిన గదిలో ఉంటున్నారు. శనివారం మధ్యాహ్నం గదిలోకి వెళ్లి మళ్లీ ఆసుపత్రికి తిరిగి రాకపోవడంతో యాజమాన్యం ఆమెకు ఫోన్ చేసింది. అయినా స్పందించకపోవడంతో ఆమె ఉంటున్న గదికి సిబ్బందిని

మిగతా 2లో



## పల్లెల్లో..'అడుగేస్తున్న హస్తం'..!!

- గ్రౌండ్‌లో హస్తం, గేమ్‌లో మార్పు
- మహాదేవపూర్‌లో కొత్త సమీకరణాలా?
- పల్లెలపై 'హస్తం' గురి, రాజకీయంగా గట్టి పట్టు
- సీనియర్ల మార్గదర్శకత్వం, యువతకు అవకాశాలు
- గ్రామశాఖల నుంచి మండల స్థాయి వరకు పక్కా ప్రణాళిక

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలు జోరందుకున్నాయి. మండల అధ్యక్షుడు కటకం అశోక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి (మాజీ) విలాస్‌రావు ఆధ్వర్యంలో పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు.. ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించేలా పార్టీ శ్రేణులు గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు చేరేలా క్షేత్రస్థాయిలో సమన్వయం చేస్తూ పార్టీకి ప్రజలతో మరింత అనుసంధానం పెంచే దిశగా నాయకత్వం పనిచేస్తోంది.

మిగతా 4లో

# శంషాబాద్‌లో బీఆర్ఎస్ బస్తీ బాట



ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు

శానిటేషన్, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సమస్యలపై ఆరా..

పరిష్కారానికి కృషి చేస్తామని హామీ

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ శంషాబాద్ 118వ డివిజన్ ఆధ్వర్యంలో యాదవ్ బస్తీలో బస్తీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కాలనీలో పర్యటిస్తూ స్థానికులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. బస్తీ బాటలో భాగంగా నాయకులు యాదవ్ బస్తీలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న శానిటేషన్, మంచినీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజీ, మున్సిపల్ నీటి సరఫరా తదితర సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను స్థానికులు నాయకుల దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు. బీఆర్ఎస్ శంషాబాద్ 118వ డివిజన్ అధ్యక్షుడు కొల్లన్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను కేవలం వినడానికే పరిమితం కాకుండా, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులను నిరంతరం ప్రశ్నించడమే బస్తీ బాట కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని, స్థానికంగా గుర్తించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే వరకు అనుసరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు మహేష్ యాదవ్, జనరల్ సెక్రటరీ రాహుల్ అప్ప, వెంకటేష్, లక్ష్మణ్, లీగల్ సెల్ అధ్యక్షుడు జయకృష్ణ గౌడ్, బీసీ అధ్యక్షుడు అర్జున్, యువజన విభాగం ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, సాతంరాయి సీనియర్ నాయకులు ప్రభాకర్, రాజు, వాజిద్, రవి, సీనియర్ నాయకులు జగదీష్ గౌడ్, వై. శ్రీనివాస్, నాయక్, ప్రవీణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని బీఆర్ఎస్ శంషాబాద్ 118వ డివిజన్ నాయకులు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ 'బస్తీ బాట' కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# ఎన్ఎండిసి హైదరాబాద్ మారథాన్‌లో ఉత్సాహ భరితంగా పాల్గొన్న తెలంగాణ పోలీస్ అకాడమీ ట్రై నీ అధికారులు

గండిపేట(క్రైమ్ మిర్రర్): హైదరాబాద్ నగరంలో నెక్లెస్ రోడ్ నుంచి గచ్చిబౌలి జిఎంసి బాలయోగి స్టేడియం వరకు నిర్వహించిన 15వ ఎన్ఎండిసి హైదరాబాద్ మారథాన్--2026లో తెలంగాణ పోలీస్ అకాడమీకి చెందిన ట్రై నీ అధికారులు ఉత్సాహభరితదంగా పాల్గొని ఫిట్‌నెస్, క్రమ శిక్షణ, పట్టుదల, టీమ్ స్పిరిట్‌ను చాటిచెప్పారు. దేశవ్యాప్తంగా నిర్వహించే ప్రముఖ రన్నింగ్ ఈవెంట్లలో ఒకటైన ఈ మారథాన్‌లో 30 వేల మందికి పైగా పాల్గొని నగరాన్ని క్రీడా స్ఫూర్తితో నింపారు.

### 260 మంది ట్రై నీ అధికారుల భాగస్వామ్యం...

తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న 112 మంది ప్రొబేషనరీ డిప్యూటీ సూపరింటెండెంట్స్ ఆఫ్ పోలీస్‌తో పాటు 148 మంది ఆంధ్రప్రదేశ్ ఎక్సై ?సజ్ అండ్ ప్రొహిబిషన్ సబ్ ఇన్‌స్పెక్టర్లు కలిసి మొత్తం 260 మంది ట్రై నీ అధికారులు హాఫ్ మారథాన్, 10కే రన్‌లలో పాల్గొన్నారు. శారీరక దారుఢ్యం పోలీసు అధికారుల వత్తిపరమైన సామర్థ్యంలో కీలక భాగమని చాటుతూ, ట్రై నీ అధికారులు అత్యంత ఉత్సాహంతో పరుగులో పాల్గొన్నారు. వయస్సు, వత్తి, ప్రాంతాలకు అతీతంగా వివిధ వర్గాల ప్రజలతో కలిసి పరుగెత్తడం వారికి కొత్త ఉత్సాహాన్ని, స్ఫూర్తిని అందించింది.

### డైరెక్టర్ అభిలాషా బిస్త్ మార్గదర్శకత్వంలో...

తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాషా బిస్త్ మార్గదర్శకంలో ట్రై నీ అధికారులను ఈ ప్రతిష్టాత్మక క్రీడా కార్యక్రమంలో భాగస్వాములను చేశారు. శిక్షణలో ఇండోర్ అంశాలతో పాటు ఔట్‌డోర్ శిక్షణ, శారీరక దారుఢ్యం, క్రమ శిక్షణకు అకాడమీ ప్రత్యేక ఆప్రధాన్యత ఇస్తుంది.

### ఔట్‌డోర్ విభాగం సమన్వయం..

మారథాన్‌లో ట్రై నీ అధికారుల భాగస్వామ్యాన్ని విజయవంతం చేయడంలో అకాడమీ ఔట్ డోర్ విభాగం కీలక పాత్ర పోషించింది. అసిస్టెంట్ డైరెక్టర్ యార్లగడ్డ రాంబాబు ఆధ్వర్యంలో డీఎస్‌పిలు బి.కృష్ణ తిరుపతి, జగదీష్, లైజనింగ్ ఆఫీసర్‌ల సమన్వయంతో, ఔట్‌డోర్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు చైతన్య, ఫణి, అబ్దుల్ నాహెర్, ప్రవీణ్‌లు, ట్రై నీల సహకారంతో పాల్గొనే అధికారులకు అవసరమైన మార్గదర్శకత్వం సమన్వయం కల్పించారు.

### క్రమశిక్షణతో కూడిన ఉత్సాహం..

మారథాన్ మార్గంలో ఏర్పాటు చేసిన హైడ్రేషన్ పాయింట్లు, పాల్గొనేవారికి అందించిన సహాయ సహకారాలు, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ మరియు ఇతర ఏర్పాట్లు అత్యంత సమర్థవంతంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమం మొత్తం సమన్వయం, ప్రణాళిక, వృత్తిపరమైన నిర్వహణకు ప్రతీకగా నిలిచింది. వివిధ వయస్సులు, వృత్తులు, సామాజిక నేపథ్యాలకు చెందిన వేలాది మంది ఒకే లక్ష్యంతో పరుగెత్తడం ద్వారా అందరికీ ఫిట్‌నెస్ -- క్రీడల ద్వారా ఐక్యత అనే సందేశాన్ని మారథాన్ ప్రతిబింబించింది. తెలంగాణ పోలీస్ అకాడమీ ట్రైనీ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా ఆరోగ్యవంతమైన పోలీసులు -- ఆరోగ్యవంతమైన సమాజం అనే భావనకు మరింత బలం చేకూర్చారు. పోలీసు అధికారుల శారీరక దారుఢ్యం, మానసిక స్థైర్యం, టీమ్ వర్క్, ప్రజలతో అనుసంధానం పెంపొందించడంలో ఇటువంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అకాడమీ అధికారులు పేర్కొన్నారు.






# రాజేంద్రనగర్‌లో ఓటర్ల హియరింగ్

- ఓటర్ల అభ్యంతరాలు, సమస్యలను పరిశీలించిన డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో ఓటర్ల హియరింగ్ కార్యక్రమం నిర్వహించారు. రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి పాల్గొని ఓటర్లకు సంబంధించిన అభ్యంతరాలు, సమస్యలను పరిశీలించారు. ఓటర్ల జాబితాకు సంబంధించి ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలు, దరఖాస్తులను అధికారులు స్వీకరించి పరిశీలించారు. ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు, మార్పులు, చిరునామా తదితర అంశాలకు సంబంధించి వచ్చిన అభ్యంతరాలను నిబంధనల ప్రకారం పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. హియరింగ్ సందర్భంగా ఓటర్లు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి అభ్యంతరాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హత ఉన్నవారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# నర్సు దారుణ హత్య

పంపి చూడగా, గది తలుపులు లోపలి నుంచి గడియపెట్టి ఉండడంతో కిటికీ సందులో నుంచి చూడగా ఆమె నేలపై పడి ఉంది. ఆసుపత్రి సిబ్బంది తలుపులు విరగ్గొట్టి లోపలకు వెళ్లి చూడగా, ఆమె అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న పహాడీషరీఫ్ పోలీసులు సంఘటనాస్థలానికి క్లూస్ టీమ్‌తో చేరుకుని పరిశీలించారు. శరీరంపై గాయాలు గమనించి.. ఆమె మృతిపై అనుమానం ఉందని బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తెలంగాణ టూరిజం ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ మృతురాలి కుటుంబసభ్యులు పహాడీషరీఫ్ పోలీసు స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. నిందితుడిని కఠినంగా శిక్షించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఘటనా స్థలంలో లభించిన ఆధారాలు, కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు. నిందితుడు పారిపోతున్న సమాచారం వచ్చిన వెంటనే అతడిని పట్టుకుని విచారించగా, సైనా ఉల్లా తాను నేరం చేసినట్లు ఒప్పుకున్నాడు. సైనా ఉల్లా ఒక రియల్‌ఎస్టేట్ సంస్థలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నారని పోలీసులు చెప్పారు. కాగా, యువతి మృతదేహానికి ఉస్మానియా మార్చురీలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. ఉస్మానియా మార్చురీ వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

# పెరుగు విషయంలో ఘర్షణ: ఇద్దరి అరెస్ట్, రౌడీషీట్ ఓపెన్

**శ్రీరాంపూర్‌లోని బిర్యానీ సెంటర్ వద్ద సంఘటన.. అసత్య ప్రచారాలు నమ్మవద్దన్న సీఐ**




**మంచిర్యాల ఆగస్టు 30 ( క్రైమ్ మిర్రర్):** శ్రీరాంపూర్‌లోని శివాజీ బిర్యానీ సెంటర్ వద్ద పెరుగు విషయంలో కొందరు వ్యక్తుల మధ్య జరిగిన ఘర్షణకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారిపై రౌడీషీట్ ఓపెన్ చేసినట్లు శ్రీరాంపూర్ సీఐ ఎ. అశోక్ ఆదివారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం... శనివారం రాత్రి శివాజీ బిర్యానీ సెంటర్‌కు వచ్చిన పొన్నాల ప్రశాంత్, పొన్నాల కిషోర్ అనే వ్యక్తులు, అక్కడే ఉన్న మనుబోతుల ప్రశాంత్‌ను హోటల్ యజమానిగా భావించి పెరుగు ఇవ్వాలని అడిగారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య మాటమాట పెరిగి తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఆవేశానికి లోనైన నిందితులు మనుబోతుల ప్రశాంత్‌పై చేతులతో పాటు ప్లాస్టిక్ థమ్సప్ బాటిళ్లతో దాడికి పాల్పడ్డారు. బాధితుడి ఫిర్యాదు మేరకు శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితులిద్దరినీ అరెస్ట్ చేశారు. వారి పాత నేరచరిత్రను పరిశీలించి, చట్టపరమైన నిబంధనల ప్రకారం రౌడీషీట్లు ఓపెన్ చేశారు.

**అసత్య ప్రచారాలు నమ్మవద్దు:**

ఈ ఘటనలో బీర్ బాటిళ్లతో దాడి జరిగినట్లు సోషల్ మీడియా కొన్ని వార్తా కథనాల్లో వస్తున్న ప్రచారాన్ని సీఐ ఎ. అశోక్ తీవ్రంగా ఖండించారు. పోలీసు దర్యాప్తులో కేవలం ప్లాస్టిక్ బాటిళ్లు, చేతులతోనే దాడి జరిగినట్లు స్పష్టమైందని, ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని, బాధితుడు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి కూడా వెళ్లలేదని తెలిపారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకోకుండా సోషల్ మీడియాలో తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయవద్దని విజ్ఞప్తి చేశారు. శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# శ్రావణమాసంలో వేలాల గట్టు మల్లన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు





**మంచిర్యాల ఆగస్టు 30 (క్రైమ్ మిర్రర్):** శ్రావణమాసాన్ని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేలాల గట్టు మల్లన్న స్వామి ఆలయం భక్తుల రద్దీతో కిటకిటలాడుతోంది. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా ప్రసిద్ధి చెందిన గట్టు మల్లన్న స్వామి వారిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. శ్రావణమాస పూజల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి, పట్నాలు వేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. స్వామివారిని దర్శించుకుని తమ మొక్కుబడులు చెల్లించుకుంటూ ఆధ్యాత్మిక పారవశ్యంలో మునిగితేలుతున్నారు. భక్తుల రాకతో ఆలయ పరిసర ప్రాంతాలన్నీ పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# సూరారం కాంగ్రెస్‌లో నూతన నియామకం..!!

- గ్రామశాఖ అధ్యక్షుడిగా ఓడేటి లక్ష్మారెడ్డి ఎంపిక
- మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు లక్ష్మారెడ్డి నియామకం
- పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్న లక్ష్మారెడ్డి
- బాధ్యతలు అప్పగించిన అధిష్ఠానం, సీనియర్ నాయకులకు లక్ష్మారెడ్డి ధన్యవాదాలు





**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడిగా ఓడేటి లక్ష్మారెడ్డిని నియమించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు టీపీసీసీ అధ్యక్షులు దుద్దిల్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు, మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటకం అశోక్ ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఓడేటి లక్ష్మారెడ్డిని గ్రామశాఖ అధ్యక్షుడిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ సూరారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు గ్రామశాఖ అధ్యక్షుడిగా ఓడేటి లక్ష్మారెడ్డి కీలకంగా పనిచేయాలని ఆకాంక్షించారు. గ్రామంలోని పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించడంతో పాటు గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు తెలిపారు. రానున్న రోజుల్లో సూరారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి మరింత ప్రజాదరణ తీసుకురావడంతో పాటు కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగాలని సూచించారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా నియమితులైన ఓడేటి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు కటకం అశోక్, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రావిర్యాల కొంగర ఖుర్దులో నక్షా బాట ధ్వంసం --- పొలాలకు వెళ్లలేక రైతులు ఇబ్బందులు

**నక్షా బాట పునరుద్ధరించాలని కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందచేసిన రైతులు**



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కొంగరఖుర్దు గ్రామంలో రైతుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పురాతన కాలం నుంచి రైతులు ఉపయోగిస్తున్న నక్షా బాటను ధ్వంసం చేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామానికి చెందిన రైతులకు సర్వే నంబర్లు 295, 294, 296, 297, 497, 28, 498లలో వ్యవసాయ భూములు ఉన్నాయి. ఈ భూములకు వెళ్లడానికి సర్వే నంబర్ 289 గుండా వెళ్లే నక్షా బాటను ఎన్నో ఏళ్లుగా రైతులు ఉపయోగిస్తున్నారు. ఈ బాట ద్వారా ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లు, పశువుల రాకపోకలు సులువుగా సాగేవి.బాట ధ్వంసంపై ఆరోపణలు చేసిన రైతులు అయితే ఇటీవల సర్వే నంబర్లు 291, 292లలో భూములు కొనుగోలు చేసిన వ్యక్తులు ఆ బాటను చదును చేశారని రైతులు ఆరోపిస్తున్నారు. అనంతరం ఆ బాటపై ఫిర్యాదు అందిన సాకుతో రెవెన్యూ అధికారులు ఏకంగా ఆ పురాతన నక్షా బాటను పూర్తిగా ధ్వంసం చేశారని బాధిత రైతులు వాపోతున్నారు.పొలాలకు వెళ్లే దారి లేక ఇబ్బంది బాట ధ్వంసం కావడంతో ప్రస్తుతం తమ పొలాల్లోకి వెళ్లడానికి దారి లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పొలాల్లోని బర్రెలు, ఇతర పశువులకు గడ్డి తీసుకెళ్లడానికి, వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్లు, ఇతర వాహనాలు తీసుకెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.కలెక్టర్ ను స్పందించాలని కోరుతున్న రైతులు ఈ విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించి పరిష్కారం చూపాలని రైతులు కోరుతున్నారు. రెవెన్యూ రికార్డులు, పాత నక్షా మరియు క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలించి, పురాతన కాలం నుంచి ఉన్న నక్షా బాటను గుర్తించి పునరుద్ధరించి, రైతుల రాకపోకలకు శాశ్వతంగా అందుబాటులోకి తేవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. సంబంధిత రెవెన్యూ అధికారులతో స్థల పరిశీలన జరిపి తక్షణ పరిష్కారం చూపాలని బాధిత రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో అలేటి బాలయ్య, కోటగళ్ల రాజ్ కుమార్, కోటగళ్ల బాలరాజ్, నిమ్మ దామోదర్ రెడ్డితో పాటు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయస్వామి ధ్వజస్తంభం పూజలు

**నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 30 (క్రైమ్ మిర్రర్):** నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో గత రెండు రోజుల నుంచి పాత బస్టాండ్ ఆంజనేయస్వామి దివ్య ధ్వజస్తంభ పూజా కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. రెండు రోజుల నుంచి ఈ ధ్వజస్తంభానికి వేద పండితులచే యజ్ఞాలు చేసి ఆదివారం రోజు ధ్వజస్తంభం కార్యక్రమాలు పూర్తి చేశారు. మండల కేంద్రానికి చెందిన గ్రామ ఆడపడుచులు ఈ పూజ కార్యక్రమానికి తండోపతండాలుగా భారీగా తరలివచ్చి పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సరస్వతి జనార్ధన్ యజ్ఞ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంతోమంది యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయ కమిటీ సభ్యులు, గ్రామ యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# పల్లెల్లో..'అడుగేస్తున్న హస్తం'..!!



**గ్రామ శాఖలకు కొత్త కార్యవర్గాలు..!!**

మహాదేవపూర్ మండలంలోని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖలను మరింత బలోపేతం చేసే చర్యల్లో భాగంగా నూతన గ్రామశాఖ అధ్యక్షులు, కార్యవర్గాలను ఎంపిక చేస్తున్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న సీనియర్ నాయకులతో పాటు యువతకు కూడా బాధ్యతలు అప్పగిస్తూ కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చే ప్రయత్నం జరుగుతోంది. గ్రామస్థాయిలో పార్టీకి బలమైన క్యాడర్‌ను ఏర్పాటు చేయడం, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అవగాహన కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

**యువతకు ప్రాధాన్యం.. సీనియర్లకు సముచిత గౌరవం**

కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో సీనియర్ నాయకుల అనుభవాన్ని వినియోగించుకుంటూనే యువతకు కూడా కీలక బాధ్యతలు అప్పగిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం ద్వారా గ్రామస్థాయిలో మరింత చురుకైన రాజకీయ కార్యకలాపాలకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలుస్తోంది. సీనియర్ నాయకుల మార్గదర్శకత్వం.. యువత ఉత్సాహం.. కార్యకర్తల కష్టపడి పనిచేసే తత్వం కలిస్తే మహాదేవపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలమైన శక్తిగా నిలబెట్టవచ్చనే అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది.

**గ్రౌండ్ లెవెల్ ప్లానింగ్‌పై దృష్టి..!!**

రాబోయే రోజుల్లో పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత పటిష్టం చేసేందుకు సీనియర్ నాయకులు గ్రౌండ్ లెవెల్ ప్లానింగ్‌పై దృష్టి సారిస్తున్నట్లు సమాచారం. ప్రతి గ్రామంలో పార్టీ పరిస్థితి, ప్రజా సమస్యలు, కార్యకర్తల బలం, ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రజలతో నిరంతరం మమేకమవుతూ.. వారి సమస్యలను తెలుసుకుంటూ.. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు ముందుకు సాగుతున్నారని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి.

**మహాదేవపూర్ అభివృద్ధిలో సర్పంచ్ హసీనాబాన్ కీలక పాత్ర**

మహాదేవపూర్ గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ హసీనాబాన్ పేరు తరచూ వినిపిస్తోంది. గ్రామంలో మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, ప్రజా అవసరాలు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ముందుకు సాగుతున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. గ్రామంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సర్పంచ్ హసీనాబాన్ ఆధ్వర్యం కనిపిస్తుండటంతో “అడుగడుగునా హసీనా పేరు” అనే చర్చ స్థానికంగా వినిపిస్తోంది. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు.

**కాంగ్రెస్‌కు కొత్త ఊపు.. భవిష్యత్‌పై క్యాడర్‌లో ధీమా**

మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కటకం అశోక్, రాష్ట్ర అధికార ప్రతినిధి (మాజీ) విలాస్‌రావు ఆధ్వర్యంలో సీనియర్ నాయకత్వం, గ్రామస్థాయి కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తుండటం పార్టీకి కొత్త ఊపునిస్తోందని కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నాయి. గ్రామ శాఖల పునర్వ్యవస్థీకరణ, యువతకు ప్రాధాన్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం, గ్రామస్థాయి నుంచి పటిష్టమైన క్యాడర్ నిర్మాణం వంటి అంశాలతో మహాదేవపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ తన పట్టును మరింత బలోపేతం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. ముందస్తు ప్రణాళికతో గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్టం చేస్తే రాబోయే రోజుల్లో మహాదేవపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలమైన రాజకీయ శక్తిగా ఎదిగే అవకాశాలున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.



## వేలాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాకారుల చైతన్య కార్యక్రమం



**మంచిర్యాల ఆగస్టు 30 ( క్రైమ్ మిర్రర్):** మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో జైపూర్ మండలం వేలాల గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం ఆటపాటలతో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కళాకారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవానికి కూడు, గుడ్డ, నీడ అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజాపాలన ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీల సమాచారాన్ని పాటల ద్వారా ప్రజలకు వివరించారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, మహిళలకు ప్రభుత్వ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ‘ఇందిరా మహిళా శక్తి’ ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమం, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 కే గ్యాస్ సిలిండర్ వంటి పలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేగ స్వప్న-నగేష్, ఉప సర్పంచ్ సుందిళ్ల రాజలింగు, వార్డు సభ్యులు, కారోబారి, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బంజారా సంస్కృతికి ప్రతీక -- తీజ్ ఉత్సవాలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బంజారా సమాజం యొక్క గొప్ప సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించే తీజ్ (మొలకల) పండుగ ఉత్సవాలు బడంగ్‌పేట్‌లో వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, బంజారా సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో బంజారా ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు అజయ్ నాయక్, బంజారా సేవాదళ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి రాథోడ్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహిపాల్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ నాయక్, రాష్ట్ర అధికార ప్రతినిధి సురేష్ నాయక్, బడంగ్‌పేట్ బంజారా సంఘం అధ్యక్షుడు రాజు నాయక్, హనుమంతు నాయక్, వేణు నాయక్ తదితరులు పాల్గొన్నారు.







## ఆంజనేయ స్వామి ఆలయ ముఖద్వారాన్ని ప్రారంభించిన పారిజాత నరసింహారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం, జీహెచ్ఎంసీ పరిధిలోని బడంగ్ పేట్ డివిజన్‌లోని ప్రసిద్ధ దివ్యక్షేత్రం దేవతల గుట్ట స్వయంభూ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ నూతన ముఖద్వారాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగపేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నూతన ముఖద్వార ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా చిగిరింత పారిజాత నరసింహారెడ్డి మాట్లాడుతూ దేవతల గుట్ట స్వయంభూ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం ఎంతో మహిమాన్వితమైనది. స్వామివారి కృపాకటాక్షాలు బడంగపేట్ ప్రజలపై, నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన ఇటువంటి క్షేత్రాల అభివృద్ధికి తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, కళ్ళెం నిరంజన్ రెడ్డి, నిరుడు శ్రీరాములు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రావిర్యాలలో బైక్‌ల చోరీ – సీసీ కెమెరాలో రికార్డైన దృశ్యాలు

**రావిర్యాలలో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలి --- సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గ్రామస్థుల డిమాండ్...!**

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాల గ్రామంలో దొంగతనాలు రోజురోజుకు పెరిగిపోతుండటంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా గ్రామంలో కోళ్లు, గొర్రెలు, పెద్ద వాహనాల బ్యాటరీలు చోరీకి గురయ్యాయి. అలాగే ఎల్లమ్మ గుడిలోని హుండీ కూడా దొంగల పాలైంది.సీసీ కెమెరాలో రికార్డైన చోరీ తాజాగా శుక్రవారం రాత్రి నలుగురు దుండగులు ముఖాలకు మాస్కులు ధరించి గ్రామంలోకి ప్రవేశించి రెండు బైక్‌లను దొంగిలించారు. ఈ దృశ్యాలన్నీ సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. అధికారులకు గ్రామస్థుల విజ్ఞప్తి గ్రామంలో దొంగతనాలు అదుపు కాకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గ్రామం మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, రాత్రి సమయాల్లో పోలీస్ పెట్రోలింగ్‌ను పెంచి దొంగతనాలను అరికట్టాలని పోలీసు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# ఇబ్రాం శేఖర్ సారథ్యంలో రాజ్యాధికార దిశగా బీఎస్పీ

**మహనీయుల ఆశయాలను తన గళంగా మార్చుకున్న ఇబ్రాం శేఖర్**




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహనీయుల ఆశయాలను తన గళంగా మార్చుకుని అణగారిన, సబ్బండ వర్గాలకు రాజ్యాధికారంతోనే సమన్యాయమనే సంకల్పంతో బిఎస్పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలతో ముందుకు సాగుతున్న ఇబ్రాం శేఖర్. తన సోదరుడు ఇబ్రాం మైసన్న చూపిన దారిలో పయనిస్తూ వార్డ్ మెంబర్, సర్పంచ్, కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ పదవులతో నాయకుడిగా గుర్తింపు పొంది బిఎస్పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలతో ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న ఇబ్రాం శేఖర్ తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాధికార దిశగా బీఎస్పీ పార్టీతో తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో బిఎస్పి పార్టీ తరఫున నాలుగు సర్పంచ్ అభ్యర్థులను, 9 ఉప సర్పంచ్ అభ్యర్థులను, 123 వార్డు అభ్యర్థులను, రెండు కౌన్సిలర్ స్థానాలను కైవసం చేసుకుని, 2029 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలలో బీఎస్పీ పార్టీ తరఫున అభ్యర్థులను నిలిపి తెలంగాణ రాష్ట్రంలో బిఎస్పి పార్టీ తరఫున కీలకపాత్ర పోషిస్తామని అందుకు అనుగుణంగానే బిఎస్పి పార్టీ ఎదుగుదలకు వివిధ కార్యక్రమాలతో ముందుకు పయనిస్తూ, కాన్సిరాం వర్ధంతి సందర్భంగా లక్ష మంది బహుజనులతో రాజ్యాధికార కాంక్ష – బహుజనుల సత్తా పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నామని ఇబ్రాం శేఖర్ తెలిపారు. విద్య అనేది మనిషి తలరాతను మారుస్తుందని, సమాజంలో అసమానతలను తొలగించడానికి చదివే ఒక బలమైన ఆయుధంగా గుర్తించి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిబా బాపులే, బహుజన నాయకుడు కాన్సిరాం వంటి మహనీయుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్యను అందించాలనే తన సంకల్పాన్ని కొనసాగిస్తూనే సమాజంలో బడుగు బలహీన సబండ వర్గాలకు సమన్యాయం దక్కాలంటే అది రాజ్యాధికారంతోనే సాధ్యమని, అప్పుడే వివక్షలు తగ్గి సమాజంలో ఆత్మగౌరవం, సమానత్వం పెరుగుతాయని గుర్తించి ఆ సాధన దిశగా బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు స్వీకరించి క్షేత్రస్థాయిలోకి బిఎస్పి పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లి రాజకీయ అధికారమే సమస్త సమస్యలకు పరిష్కారమనే అనే విషయాన్ని యువతలోకి తీసుకెళ్తూ రాజ్యాధికార దిశగా పయనిస్తున్న ఇబ్రాం శేఖర్. అందులో భాగంగానే రాష్ట్రస్థాయి నుండి గ్రామస్థాయి వరకు వివిధ కమిటీలతో జనాభా ప్రాతిపదికన వివిధ వర్గాలకు పదవుల్లోనూ ఎన్నికల టికెట్ల లోను దామాషా పద్ధతిన న్యాయం చేకూరుస్తూ వరుస సమీక్ష సమావేశాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, ప్రజా పోరాటాలతో తెలంగాణ ప్రజానీకంలో కేంద్ర బిందువుగా మారారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆశీస్సులు



**కూకట్‌పల్లి, ఆగస్టు 30 (క్రైమ్ మిర్రర్):** కూకట్ పల్లి నియోజకవర్గం కూకట్‌పల్లి, ఎర్రగడ్డ ప్రాంతాల్లో ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకల్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కూకట్‌పల్లిలోని నైనా కన్వెన్షన్, అశోక్ గార్డెన్స్, ఎర్రగడ్డలోని మెజిస్టిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన వివాహ కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆత్మీయంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వధూవరులను ఆశీర్వదించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు.. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ప్రేమానురాగాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. నూతన దంపతులకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు సమృద్ధిగా కలగాలని, జీవితంలో అన్ని విధాలా అభివృద్ధి సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుకల్లో ఆయన పాల్గొనడంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఆనందం వ్యక్తం చేసి వడ్డేపల్లి రాజేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## శంషిగూడ డివిజన్ బిజెపి అధ్యక్షుడుగా టప్ప రఘు నియామకం




**కూకట్ పల్లి, ఆగస్టు 30 (క్రైమ్ మిర్రర్):** నూతనంగా ఏర్పడిన శంషిగూడా డివిజన్ (245) అధ్యక్షుడిగా టప్ప రఘు పార్టీ అధిష్టానం నియమించగా ఆదివారం ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్రావు రఘు ను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ నాయకులను కార్యకర్తలను కలుపుకొని ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేసి రాబోయే ఎన్నికల్లో షంషీగూడ గడ్డపై బిజెపి జెండా ఎగిరేల తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మణిభూషణ్, జిల్లా సెక్రటరీ దుర్గాప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటస్వామి రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా మహిళా మోర్చా సెక్రటరీ స్వప్న, జీఎస్ రమేష్ ముదిరాజ్ , ఉపాధ్యక్షులు నీల సంతోష్, బీజేవైఎం అధ్యక్షులు సాయి కిరణ్ , ఓబీసీ మోర్చా అధ్యక్షులు నరసింహ, మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత, స్రవంతి, మునిషా తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అమ్మవారి ఓడి బియ్యం అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకులు కొలుకుల జైహింద్

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 30 (క్రైమ్ మిర్రర్):** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని జగద్గిరి నగర్ లోని అమ్మవారి ఆలయంలో బోనాల పండుగ సందర్భంగా భక్తులు సమర్పించిన ఓడి బియ్యం తో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువ నాయకులు కొలుకుల జైహింద్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హనుమాన్ చారి, కనకయ్య, శంకర్,నర్సింగ్ రావు, రాజేష్, నాగరాజ్, శ్రీనివాస్ చారి, తిరుపతి చారి, హనుమంతు, శిల్పి నరసయ్య, ఓబుల్ రెడ్డి, రాయి విగ్నేష్, ఆంజనేయులు, మైలారం రాజు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నకాపర్తిలో ఘనంగా కుమ్మర్ల శ్రావణ మాస తొలి బోనాలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్ :** చిట్యాలమండలం చిన్నకాపర్తిగ్రామంలో కుమ్మర్ల ఆధ్వర్యంలో శ్రావణ మాస తొలి బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుమ్మర సంఘం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ తాడూరు చంద్రం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కుమ్మర్లు ఐక్యంగా ఉండి తమ సమస్యలను తామే పరిష్కరించుకోవాలని, వృత్తిపరమైన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. బోనాల సందర్భంగా వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ముత్యాలమ్మ తల్లిని వేడుకున్నారు. స్థానిక సర్పంచ్ ఆవుల సుందర్ కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగాపురం భాస్కర్, వార్డు సభ్యులు, కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు పాకల దినేష్, ఉపాధ్యక్షులు ఆరూరి శ్రీను, ఆరూరి నరసింహ, చిన్నకాపర్తి పాకల కుమ్మరి వంశస్థులు తదితరులు పాల్గొన్నారు.




# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ చేసిన మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 30 (క్రైమ్ మిర్రర్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, ఐడిపిఎల్ చౌరస్తా వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గౌడ కులస్తులకే పరిమితమైన నాయకుడు కాదని, సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం, అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం అందించేందుకు పోరాడిన గొప్ప మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అనంతరం విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన నిర్వాహకులు, స్థానిక కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్దార్ పాపన్న గౌడ్ కమిటీ చైర్మన్ నందనం దివాకర్ , అధ్యక్షులు గంగా శ్రీనివాస్ గౌడ్ , మాజీ కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్ , ఆనంద్ గౌడ్ , ప్రభా గౌడ్, జయ శ్రీ, టీ నర్సింగరావు గౌడ్, బుర్ర మణికంఠ గౌడ్, మీ శ్యామనారాయణ గౌడ్, ప్రభు, సంతోష్, సురేష్ గౌడ్, భూషణం గౌడ్, సంజు గౌడ్, రాజు గౌడ్, లక్ష్మణ్ గౌడ్, అనిల్, శివ గౌడ కుల పెద్దలు, స్థానిక నాయకులు, పలువురు ప్రముఖులు, కమిటీ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు అర్పించారు.

# ఆంజనేయ నగర్ సంక్షేమ సంఘం ఘనంగా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం





**కాలనీ అభివృద్ధికి నూతన కార్యవర్గం సమష్టిగా కృషి చేయాలి**

**కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్**

**కూకట్‌పల్లి, ఆగస్టు 30 (క్రైమ్ మిర్రర్):** కూకట్‌పల్లి నియోజకవర్గం, ఖైతలాపూర్ డివిజన్ ఆంజనేయ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం స్థానిక కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గంగా ఎన్నికైన మహేందర్ ప్యానెల్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన బండి రమేష్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళల భాగస్వామ్యం అభినందనీయం ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. ఆంజనేయ నగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరగడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా ఈసారి ఎన్నికల్లో పెద్ద సంఖ్యలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని కాలనీ సంక్షేమ బాధ్యతలను స్వీకరించడం ఎంతో సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. కాలనీ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం మహిళలు ముందుకు రావడం మంచి పరిణామమని అన్నారు. నూతన కార్యవర్గం అందరినీ కలుపుకొని కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

**ఆంజనేయ నగర్‌తో తనకు ప్రత్యేక అనుబంధం**

ఆంజనేయ నగర్ సంక్షేమ సంఘం సభ్యుల్లో తాను కూడా ఒక భాగమని బండి రమేష్ తెలిపారు. అంతేకాకుండా కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కూడా ఇదే కాలనీలో ఉండటం వల్ల ఆంజనేయ నగర్‌తో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని అన్నారు. కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాలనీలో మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీరు తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను నూతన కార్యవర్గం గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కాలనీ సమస్యల పరిష్కారానికి అండగా ఉంటా నూతనంగా ఎన్నికైన కార్యవర్గం నిరంతరం కాలనీ సమస్యలపై దృష్టి సారించి ప్రజలకు అందుబాటులో ఉండాలని బండి రమేష్ అన్నారు. సంక్షేమ సంఘం చేపట్టే ప్రజా ప్రయోజన కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఆంజనేయ నగర్ కాలనీ అభివృద్ధికి అవసరమైన ఏ కార్యక్రమమైనా తన దృష్టికి తీసుకువస్తే, సమస్యల పరిష్కారం కోసం తన వంతు సహకారం అందిస్తూ నూతన కార్యవర్గానికి అండగా ఉంటానని బండి రమేష్ స్పష్టం చేశారు. కాలనీ ప్రజల ఐక్యత, సంక్షేమ సంఘం కార్యవర్గం సమష్టి కృషితో ఆంజనేయ నగర్‌ను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. నూతన కార్యవర్గానికి అభినందనలు ప్రమాణ స్వీకారం అనంతరం నూతన కార్యవర్గ సభ్యులకు నాయకులు, స్థానిక కాలనీ ప్రజలు అభినందనలు తెలిపారు. కాలనీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం చిత్తశుద్ధితో పనిచేస్తుందని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఏ, బీ బ్లాక్ ఇన్‌చార్జిలు తూము వేణు, నాగిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్క పెంటయ్య, లక్ష్మయ్య, ధర్మారావు, గోవింద్, రమణతో పాటు పలువురు స్థానిక నాయకులు, సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నిత్య యోగ సాధకుల నూతన కార్యవర్గం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో శ్రీ దత్త ఫౌండేషన్ ఆధ్వర్యంలోని సంకల్ప క్రియా యోగ నిత్య సాధకుల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. యోగ గురువు రఘు గురూజి జన్మదినం సందర్భంగా ఈ ఎన్నికలు నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడిగా బూరుగు కృష్ణయ్య, అధ్యక్షుడిగా మాస శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా పొన్నం లక్ష్మయ్య, గాదె ఎల్లేష్, ప్రధాన కార్యదర్శిగా కమ్మంపాటి నరసింహ ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా దాడి అరుణ, కోనేటి సాయిరామ్‌తో పాటు పలువురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

## ఆడపిల్ల వివాహానికి రూ.10,116 ఆర్థిక సాయం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన ఈరటి ముత్తయ్య కుమార్తె వివాహానికి పెద్దకాపర్తి సర్పంచ్ కాటం వెంకటేశం, దేవస్థానం చైర్మన్ ఓర్సు రాజకుమార్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆడపిల్ల వివాహానికి రూ.10,116 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య, ఏర్పుల నరసింహ, కురు యాదయ్య, ఆనగంటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం మధ్యాహ్నం హైదర్‌గూడలోని కుల్దీప్ వైన్స్ పక్క గల్లీలో రోడ్డుపై ఓ వ్యక్తి పడి ఉన్నట్లు సమాచారం అందిందన్నారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకోని చూడగా ఒక మగ వ్యక్తి (50) అపస్మారక స్థితిలో పడి ఉన్నాడన్నారు. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించడం జరిగిందన్నారు. మృతుడి సంబంధితులు ఎవరైనా ఉంటే ఉస్మానియా మార్చురీ సిబ్బందిని గానీ రాజేంద్రనగర్ పోలీసులను గానీ సంప్రదించాలని కోరారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# రాజశ్యామల అమ్మవారి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన త్రిపుర గవర్నర్

**విశాఖ శ్రీ శారదా పీఠాధిపతుల ఆశీస్సులు పొందిన నల్లు ఇంద్రసేనారెడ్డి**

**కోకాపేటలో ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలకు కేంద్రంగా ఆలయ ప్రాంగణం**



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి ఆదివారం విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులను దర్శించుకుని ఆశీస్సులు పొందారు. పవిత్ర చాతుర్మాస్య దీక్షను ఆచరిస్తున్న విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు, ఉత్తర పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామివారిని గవర్నర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నియోపోలిస్, కోకాపేటలో విశాఖ శ్రీ శారదా పీఠం ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న శ్రీ రాజశ్యామల అమ్మవారి ఆలయ ప్రాంగణాన్ని గవర్నర్ సందర్శించారు. పీఠం, నియోపోలిస్ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. శ్రీ రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్నట్లు ఉత్తర పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామివారు గవర్నర్‌కు వివరించారు. ఆలయ నిర్మాణ ప్రణాళిక, పనుల పురోగతి, భవిష్యత్తులో నిర్వహించనున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భక్తులకు అందించనున్న సేవల గురించి వివరించారు. ఆలయంతో పాటు అదే ప్రాంగణంలో ఆగమ పాఠశాల, గోశాల, అన్నదాన భవనం తదితర నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. వేద, ఆగమ విద్యల పరిరక్షణతో పాటు గోసంరక్షణ, అన్నదాన సేవలను కొనసాగిస్తూ ఈ ప్రాంగణాన్ని ఆధ్యాత్మికత, సేవా కార్యక్రమాలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. అనంతరం గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారిని దర్శించుకుని ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్వామివారితో గవర్నర్ ఆధ్యాత్మిక అంశాలపై సంభాషించారు. చాతుర్మాస్య దీక్ష ప్రాముఖ్యత, సనాతన ధర్మంలో దాని విశిష్టత, ఆధ్యాత్మిక పరమార్థం గురించి స్వామివారిని గవర్నర్ అడిగి తెలుసుకున్నారు. అలాగే శ్రీ రాజశ్యామల అమ్మవారి మహిమ, ఆరాధనా విశిష్టత, ఆధ్యాత్మిక ప్రాధాన్యతపై కూడా స్వామివారితో చర్చించారు. జగన్మాత రాజశ్యామల అమ్మవారి ఆరాధన, అనుగ్రహం ద్వారా లోకక్షేమం, ధర్మ పరిరక్షణకు సంబంధించిన ఆధ్యాత్మిక అంశాలను స్వామివారు గవర్నర్‌కు వివరించారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు గవర్నర్‌కు ఆశీస్సులు అందించి తీర్థప్రసాదాలను అందజేశారు. పవిత్ర చాతుర్మాస్య దీక్ష సందర్భంగా పీఠాధిపతులను దర్శించుకోవడం, కోకాపేటలో నిర్మితమవుతున్న శ్రీ రాజశ్యామల అమ్మవారి ఆలయ ప్రాంగణాన్ని సందర్శించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. కోకాపేటలో నిర్మితమవుతున్న ఈ ఆలయం భవిష్యత్తులో భక్తులకు విశిష్టమైన ఆధ్యాత్మిక క్షేత్రంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

# కిస్మత్పూర్‌లో ఘనంగా మల్లన్న గుట్ట బోనాలు

**- భక్తిశ్రద్ధలతో మల్లన్న, ఎల్లమ్మకు బోనాలు సమర్పించిన యాదవ కులస్తులు**

**- భారీగా తరలివచ్చిన భక్తులు.. అన్నప్రసాద వితరణ**



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గం కిస్మత్పూర్ 122వ డివిజన్ పరిధిలో మల్లన్న గుట్ట బోనాలను యాదవ కులస్తులు సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది ఆనవాయితీగా నిర్వహించే ఈ బోనాల వేడుకల్లో భాగంగా ఆదివారం ఉదయాన్నే తొట్టెల ఊరేగింపును వైభవంగా చేపట్టారు. తొట్టెల ఊరేగింపులో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి భావంతో ముందుకు సాగారు. అనంతరం మల్లన్న స్వామివారికి, ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మేళతాళాలు, భక్తుల జయజయధ్వానాలతో మల్లన్న గుట్ట పరిసరాలు సందడిగా మారాయి. మల్లన్న బోనాల సందర్భంగా బండ్లగూడ కార్పొరేషన్ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. యాదవ కులస్తులు ప్రతి సంవత్సరం మల్లన్న గుట్ట బోనాలను సంప్రదాయంగా నిర్వహిస్తూ వస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకలు గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. బోనాల వేడుకలకు కిస్మత్పూర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తుల కోసం అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు ప్రసాదాన్ని స్వీకరించి మల్లన్న స్వామివారి ఆశీస్సులు పొందారు. మల్లన్న స్వామి, ఎల్లమ్మ అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

# నార్సింగిలో ఘనంగా శ్రీ తుల్జా భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

**భక్తిశ్రద్ధలతో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, భక్తులు**

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** నార్సింగిలో శ్రీ తుల్జా భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో నెక్నంపూర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు జితేందర్, మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిరణ్ కుమార్, మల్లేష్, ప్రవీణ్ కుమార్, మహేష్ రెడ్డి, శ్రీనివాస్, రాము తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులతో సందడి నెలకొంది. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నాయకులు ఆకాంక్షించారు.



# నంబర్ ప్లేట్ మార్చి ట్యాక్సీ నడుపుతున్న వాహనం పట్టివేత

**శంషాబాద్‌లో ఆర్‌జీఐఏ ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో వెలుగులోకి అక్రమం**




**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను అరికట్టేందుకు నిర్వహిస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీల్లో నంబర్ ప్లేట్ మార్చి నడుపుతున్న ఇన్నోవా కారును ఆర్‌జీఐఏ ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. ఆగస్టు 30న మధ్యాహ్నం 3:10 గంటల సమయంలో ఆర్‌జీఐఏ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి ఎన్‌ఫోర్స్‌మెంట్ విధులు నిర్వహిస్తుండగా శంషాబాద్‌లోని ఇండియానా బేకరీ వద్ద టీఎస్34ఎ1794 నంబర్‌తో ఉన్న ఇన్నోవా కారును పోలీసులు అడ్డుకుని తనిఖీ చేశారు. తనిఖీలో వాహనం అసలు రిజిస్ట్రేషన్ నంబర్ టీఎస్34టిఎ1794 అని, అది ట్యాక్సీగా నమోదై ఉండటంతో పాటు వోర్సు రమేష్ పేరుతో రిజిస్టర్ అయి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అయితే వాహనానికి ఉండాల్సిన ట్యాక్సీ నంబర్ ప్లేట్‌ను తొలగించి, ప్రైవేట్ వాహనానికి సంబంధించిన నంబర్ ప్లేట్‌ను అమర్చినట్లు వెల్లడైంది. ప్రాథమిక విచారణలో ట్రాఫిక్ చలాన్లు, పెండింగ్‌లో ఉన్న ఈఎంఐలు, ఇతర ఆర్థిక బకాయిలను తప్పించుకునే ఉద్దేశంతో వాహనం రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్‌ను అక్రమంగా మార్చినట్లు పోలీసులు గుర్తించారు. వాహనం నడుపుతున్న వ్యక్తిని వోర్సు రమేష్, తండ్రి పేరు వి. గోపాల్, కర్మన్‌ఘాట్, హైదరాబాద్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఆయన స్వస్థలం రంగారెడ్డి జిల్లా ఆమంగల్ మండలం మూర్తుజాపల్లి గ్రామంగా పోలీసులు తెలిపారు. వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ వివరాలు, నంబర్ ప్లేట్ మార్పు తదితర అంశాలపై పోలీసులు తదుపరి విచారణ కొనసాగిస్తున్నారు.

# ధన్వాడలో వైభవంగా బీరప్ప స్వామి ఆలయ ప్రతిష్ఠా మహోత్సవం

**- కనులపండువగా బీరప్ప స్వామి--కామారతి దేవి కల్యాణం**

**- రూ.3.5 కోట్లతో నిర్మించిన ఆలయంలో ఘనంగా విగ్రహాల ప్రాణప్రతిష్ఠ, ధ్వజస్తంభ స్థాపన**



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ బీరప్ప స్వామి ఆలయంలో ఆదివారం విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. బీరప్ప స్వామి, సతీసమేత కామారతి దేవి విగ్రహాల ప్రాణప్రతిష్ఠతో పాటు ధ్వజస్తంభం (గజస్తంభం) స్థాపన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం నిర్వహించిన శ్రీ బీరప్ప స్వామి, కామారతి దేవి కల్యాణ మహోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి హైదరాబాద్--పాలమూరు కురువ సంఘం జంటనగరాల అధ్యక్షులు, రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక నాయకులతో కలిసి సుమారు రూ.3.5 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆలయాన్ని సందర్శించిన ఆయన, స్వామివారి విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందించగా, కురుమ సంఘ నాయకులు, కులస్తులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ, ఎంతో భక్తిశ్రద్ధలతో సుందరంగా బీరప్ప స్వామి ఆలయాన్ని నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా కురుమ కులస్తులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పురాతన కాలం నుంచే బీరప్ప స్వామి పండుగకు ఎంతో విశిష్టత ఉందని పేర్కొన్నారు. స్వామివారి ఆశీస్సులతో, ప్రజల అభిమానంతో ఈ కార్యక్రమానికి హాజరుకావడం ఆనందంగా ఉందన్నారు. బీరప్ప స్వామి, కాటమరాజు ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. హైదరాబాద్--పాలమూరు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో ఆలయానికి డోలు, తాళాలు బహూకరించినట్లు వెంకటేష్ తెలిపారు. ఈ మహోత్సవంలో హైదరాబాద్--పాలమూరు కురువ సంఘం వ్యవస్థాపకులు కొల్లంపల్లి శ్రీనివాస్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు మందారం కృష్ణ, స్థానిక నాయకులు జాత్రం శ్రీనివాస్ కుర్వ, అప్ప శ్రీను కుర్వ, పూజారి శ్రీను కుర్వ, కేవీ రాజు కుర్వ, రిషి కుర్వ, వన్నడే రమేష్ కూర్మ, ప్రొఫెసర్ గురునాథ్ కుర్వ, తెల్లప్ప కూర్మ తదితరులు పాల్గొన్నారు.

# హైదర్‌గూడలో ఘనంగా 137వ మన్ కీ బాత్ కార్యక్రమం




**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన 137వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని హైదర్‌గూడ బూత్ నంబర్ 207 పరిధిలోని న్యూ ఫ్రెండ్స్ కాలనీలో గిరీష్ మిశ్రా నివాసంలో ఆదివారం వీక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ కోసం వ్యసనముక్త యువత అనే అంశంపై మాట్లాడారు. దేశవ్యాప్తంగా డ్రగ్స్ రహిత భారత్ కోసం నషా ముక్త్ భారత్ ప్రచారం వేగంగా కొనసాగుతోందని తెలిపారు. యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచి, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన, ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వ్యసనం ఒక్క వ్యక్తినే కాకుండా మొత్తం కుటుంబం, సమాజంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ప్రధాని పేర్కొన్నారు. వ్యసనానికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న వారిని, వ్యసనంతో పోరాడుతున్న వారికి అండగా నిలుస్తున్న వారిని అభినందించారు. యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు సోషల్ మీడియా ద్వారా కూడా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రధాని కోరారు. వివిధ భాషల్లో సృజనాత్మక కంటెంట్ రూపొందించి సమాజానికి మేలు చేయాలని క్రియేటర్లకు సూచించారు. 'నషా ముక్తి' ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, తమ ప్రయత్నాలను సోషల్ మీడియాలో వంటి హ్యాష్‌ట్యాగ్‌లతో పంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాబాధ విజయ్ కుమార్, సనివెల్లి శ్రీపాల్ రెడ్డి, రామ్ మోహన్, వెంకటరమణ, లక్ష్మీకాంతం, శ్యామ్ బజాజ్, కళ్యాణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బాబుల్‌రెడ్డి నగర్‌లో నూతన రోడ్ల ప్రారంభం

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్‌రెడ్డి నగర్‌లో నూతనంగా నిర్మించిన రోడ్లను ప్రారంభించారు. స్థానిక ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రహదారుల అభివృద్ధికి చర్యలు చేపట్టడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రోడ్ల నిర్మాణానికి సహకరించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు కాలనీవాసులు శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలిపారు. నూతన రోడ్లతో కాలనీలో రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాళిదాస్, జగన్, సురేష్, అరుణ్, శ్రీరామ్, వెంకటేష్ తో పాటు కాలనీవాసులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగిలో ఘనంగా శ్రీ తుల్జా భవాని దేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** నార్సింగిలో శ్రీ తుల్జా భవాని దేవి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం, గజస్తంభ ప్రతిష్ఠాపన, శిఖర ప్రతిష్ఠాపన, శాంతి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో నార్సింగి--గండిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్, మాజీ వార్డు నెంబర్ మహేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సాయిరాం ముదిరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణకర్తలు ధారంకార్ కుటుంబ సభ్యులు యాదిలాల్, కిషన్ జీ తదితరులతో పాటు గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ఠతో పాటు గజస్తంభ, శిఖర ప్రతిష్ఠాపన, శాంతి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన ధారంకార్ కుటుంబ సభ్యులను గ్రామస్తులు, భక్తులు అభినందించారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని పలువురు ఆకాంక్షించారు.

